# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శుక్రవారం 4 ఏప్రిల్ 2025 పేజీలు 8


## చార్మినార్ పెచ్చులు ఊడి పడ్డాయి : భయంతో జనం పరుగులు



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ కు బ్రాండ్ గా ఉన్న చార్మినార్ వద్ద పెనుప్రమాదం తప్పింది. గురువారం ( ఏప్రిల్ 3) న నగరంలో పడిన భారీ వర్షానికి భాగ్యలక్ష్మి ఆలయం వైపున మినార్? నుంచి పెచ్చులూడి పడ్డాయి. దీంతో పర్యాటకులు భయాందోళనకు గురై.. పరుగులు తీశారు.

-5 లో

# ఎస్‌ఎఫ్‌సి-307 కబ్జాలపై..! "హైడ్రా" కమిషనర్ సీరియస్



గాజులరామారం 307 ఎస్‌ఎఫ్‌సి కబ్జాల పరిశీలనలో హైడ్రా కమిషనర్..

## ప్రజావాణి ఫిర్యాదులపై"హైడ్రా" బృందం గాజులరామారంలో పర్యటన..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో, ఓ ప్రజాప్రతినిధి అండతో, భూ కబ్జాదరులు రెచ్చి పోయారు..! గాజులరామారం ప్రభుత్వ భూముల్లో అడ్డు అదుపు లేకుండా కబ్జాలకు పాల్పడి, పలు కాలనీలను ఏర్పాటు చేశారు. గాజులరామారంలో ప్రధానంగా సర్వే నెంబర్ 307 ఎస్‌ఎఫ్‌సి భూములతో పాటు, సర్వే నెంబర్ 342, 329, 11, 12, 13, 127 ప్రభుత్వ స్థలాలు కళ్ళ ఎదుటే కబ్జాలకు గురయ్యాయి.. ఈ కబ్జాల వ్యవహారంలో రెవెన్యూ, విద్యుత్ అధికారులే కీలకంగా సహకరించారు.. బికారీలను కూడా కుబేరులను చేసిన గాజులరామారం ప్రభుత్వ భూములు..! దాదాపు 500 ఎకరాలు కబ్జాకు గురైనట్లు ఓ అంచనా..!గతంలో వందల సంఖ్యలో ఫిర్యాదులు వచ్చినా చర్యలు చేపట్టాల్సిన రెవెన్యూ యంత్రాంగం.. ఒక్కో రూముకు ధరను నిర్ణయించి, కబ్జాలను ప్రోత్సహించిన ఒక ఆర్ఐ, ముగ్గురు వీఆర్ఏ లను, అప్పటి కలెక్టర్ అమోయ్ కుమార్ సస్పెండ్ చేసిన విషయం అందరికీ తెలిసిందే.. ప్రస్తుతం "ఆపరేషన్ హైడ్రా" ఆవిర్భావంతో అయినా గాజులరామారం ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని కోరుకుందాం.. గతంలో కలెక్టర్ ఆదేశాలను కూడా ధిక్కరించి కబ్జాలను ప్రోత్సహించడంలో ప్రజాప్రతినిధి కీలక పాత్ర పోషించారు.. మరి హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ఐపీఎస్ గురువారం పర్యటనతో అయినా కాపాడాలని ఆశిద్దాం..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 3:



-2లో

- సర్వే నెంబర్ 307 స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ భూములపై "హైడ్రా" నజర్..
- ఎస్‌ఎఫ్‌సి స్థలంలో క్వారీల లీజు ముగిసినా, ఖాళీ చేయకుండా కబ్జాలు..
- 78-00 ఎకరాలకు సంబంధించిన, క్వారీ లీజు దారులతో వచ్చేవారం సమావేశం..
- తహశీల్దార్ ఆఫీస్‌కి కూతవేటు దూరంలోనే వేలకోట్లు విలువైన ప్రభుత్వ భూములు..
- గాజులరామారం సర్వే నెం.307, 329, 342 విలువైన ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు..
- కబ్జాలకు గురవుతుంటే ఏం చేస్తున్నారని రెవెన్యూ అధికారులపై కమిషనర్ ఆగ్రహం..
- 307 భూముల ఆక్రమణలో మిథిలా నగర్, గాలిపోచమ్మ బస్తీ, బాలయ్య నగర్..

## హైదరాబాద్ లో భారీ వర్షం..

### అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లోఓ గురువారం ( ఏప్రిల్?3) భారీ వర్షం పడింది. అరగంటపాటు కురిసిన విధ్వంసం సృష్టించింది. ఈ నేపథ్యంలో స్థానిక అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్? రెడ్డి అన్ని డిపార్ట్?మెంట్లను ఆదేశించారు. రోడ్లపై ఎక్కడపడితే ట్రాఫిక్? స్థంభించడంతో... సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్‌ను ఆదేశించారు. . అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు

-5 లో

## సన్నబియ్యం పంపిణీ పథకాన్ని.. సద్వినియోగం చేసుకోండి..

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్..

- షామీర్‌పేట్ మండలంలోని రేషన్ దుకాణాలను సందర్శించిన కలెక్టర్..
- సివిల్ సప్లై అధికారి 'డిఎస్ఓ' సుగుణాభాయ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు..
- రేషన్ సరుకుల సరఫరా, లబ్ధిదారుల సంఖ్య, పలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు..
- బియ్యం పంపిణీలో ఫింగర్ ప్రింట్, స్కానర్ రశీదులు, తూకాన్ని కలెక్టర్ పరిశీలించారు..
- ప్రతి లబ్ధిదారునికు సన్న బియ్యం అందించాలని ప్రభుత్వ ధృడసంకల్పం..
- సన్న బియ్యం పంపిణీలో అత్యంత జాగ్రత్త వహించాలని డీలర్‌లకి కలెక్టర్ సూచన..

-3లో





## మూసీలో చిక్కుకున్న వారిని కాపాడిన రెస్క్యూటీం..

హైదరాబాద్ పెన్ పవర్:కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడంలోనూ ముందున్నారు జీహెచ్ఎంసీ.. డీఆర్?ఎఫ్?.. ఫైర్? అధికారులు. హైదరాబాద్ లో ఏప్రిల్3) కురిసిన భారీ వర్షాలకు మూసీ నది వరద ప్రవాహం పెరిగింది.

-5 లో



# ఎస్ఎఫ్‌సి-307 కబ్జాలపై..!

# "హైడ్రా" కమిషనర్ సీరియస్

## ప్రజావాణి ఫిర్యాదులపై"హైడ్రా" బృందం గాజులరామారంలో పర్యటన..


గాజులరామారం 307 ఎస్ఎఫ్‌సి కబ్జాల పరిశీలనలో హైడ్రా కమిషనర్..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో, ఓ ప్రజాప్రతినిధి అండతో, భూ కబ్జాదరులు రెచ్చి పోయారు..! గాజులరామారం ప్రభుత్వ భూముల్లో అడ్డు అదుపు లేకుండా కబ్జాలకు పాల్పడి, పలు కాలనీలను ఏర్పాటు చేశారు. గాజులరామారంలో ప్రధానంగా సర్వే నెంబర్ 307 ఎస్ఎఫ్‌సి భూములతో పాటు, సర్వే నెంబర్ 342, 329, 11, 12, 13, 127 ప్రభుత్వ స్థలాలు కళ్ళ ఎదుటే కబ్జాలకు గురయ్యాయి.. ఈ కబ్జాల వ్యవహారంలో రెవెన్యూ, విద్యుత్ అధికారులే కీలకంగా సహకరించారు.. బికారీలను కూడా కుబేరులను చేసిన గాజులరామారం ప్రభుత్వ భూములు..! దాదాపు 500 ఎకరాలు కబ్జాకు గురైనట్లు ఓ అంచనా..!గతంలో వందల సంఖ్యలో ఫిర్యాదులు వచ్చినా చర్యలు చేపట్టాల్సిన రెవెన్యూ యంత్రాంగం.. ఒక్కో రూముకు ధరను నిర్ణయించి, కబ్జాలను ప్రోత్సహించిన ఒక ఆర్ఐ, ముగ్గురు విఆర్ఏ లను, అప్పటి కలెక్టర్ అమోయ్ కుమార్ సస్పెండ్ చేసిన విషయం అందరికీ తెలిసిందే.. ప్రస్తుతం "ఆపరేషన్ హైడ్రా" ఆవిర్భావంతో అయినా గాజులరామారం ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని కోరుకుందాం.. గతంలో కలెక్టర్ ఆదేశాలను కూడా ధిక్కరించి కబ్జాలను ప్రోత్సహించడంలో ప్రజాప్రతినిధి కీలక పాత్ర పోషించారు.. మరి హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ఐపీఎస్ గురువారం పర్యటనతో అయినా కాపాడాలని ఆశిద్దాం..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 3:







- సర్వే నెంబర్ 307 స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ భూములపై "హైడ్రా" నజర్..
- ఎస్ఎఫ్‌సి స్థలంలో క్వారీల లీజు ముగిసినా, ఖాళీ చేయకుండా కబ్జాలు..
- 78-00 ఎకరాలకు సంబంధించిన, క్వారీ లీజు దారులతో వచ్చేవారం సమావేశం..
- తహశీల్దార్ ఆఫీస్‌కి కూతవేటు దూరంలోనే వేలకోట్లు విలువైన ప్రభుత్వ భూములు..
- గాజులరామారం సర్వే నెం.307, 329, 342 విలువైన ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు..
- కబ్జాలకు గురవుతుంటే ఏం చేస్తున్నారని రెవెన్యూ అధికారులపై కమిషనర్ ఆగ్రహం..
- 307 భూముల ఆక్రమణలో మిథిలా నగర్, గాలిపోచమ్మ బస్తీ, బాలయ్య నగర్..

హైడ్రా ప్రజావాణి ఫిర్యాదులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో "హైడ్రా" కమిషనర్ ఏ.వి.రంగనాథ్ తమ బృందంతో విస్తృతంగా పర్యటిస్తున్నారు. 2023లో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి ఫిర్యాదులతో..! గతనెల (మార్చి) 27న సర్వే నెం.11, 12, 13, అండ్ 127 ప్రభుత్వ భూముల కబ్జాలను సందర్శించిన హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్, కేవిఎస్ ఫంకన్ హాల్, తత్వగ్లోబల్ స్కూల్ నిర్మాణాలపై నివేదిక ఇవ్వాలని, హైడ్రా కమిషనర్ రెవెన్యూ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే.. తాజాగా గురువారం గాజులరామారం సర్వే నెంబర్ 307 స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ భూముల కబ్జాలని హైడ్రా కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.. గాజులరామరం గ్రామ శివారు 307 భూమిని సుమారు 78 ఎకరాలు క్వారీ తవ్వకాలకు తీసుకున్న లీజు గడువు ముగిసినా..! సదరు లీజుదారులు అక్కడ నుంచి ఖాళీ చేయకుండా కబ్జాలకు ప్రయత్నిస్తున్నారని హైడ్రా కమిషనర్ గమనించారు.. స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ సంస్థకు కేటాయించిన స్థలాలు కబ్జాచేసి పలు కాలనీలు ఏర్పడినది హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ గుర్తించారు.. 307 ఆక్రమణలో ఉన్న మిథిలానగర్, గాలిపోచమ్మ బస్తీ, బాలయ్య నగర్, కాలనీలను హైడ్రా బృందం పరిశీలించింది..



## క్వారీ లీజు దారులతో వచ్చే వారం..హైడ్రా సమావేశం..

గాజులరామారం సర్వే నెంబర్ 307 ప్రభుత్వ భూమిని సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్, కబ్జాలను పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు.. కూకట్‌పల్లి రెవెన్యూ పరిధిలోని శంషిగూడ సర్వే నెం.57, గాజులరామారం సర్వే నెం.307 ఎస్ఎఫ్‌సి భూములకు, సర్వే నిర్వహించి సరిహద్దులు ఏర్పాటు చేయాలని రంగనాథ్ ఆదేశించారు.. అనంతరం 307 ఎస్ఎఫ్‌సి స్థలలో క్వారీ కోసం 78 ఎకరాల లీజు దారులతో వచ్చే వారంలో సమావేశం ఏర్పాటు చేయాలని కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.. సర్వే నెం.342, 329 కబ్జాలపై హైడ్రా కమిషనర్ సందర్శించాలని స్థానికులు కోరారు..



మేడ్చల్ అత్వేలి గ్రామంలోని రేషన్ షాపులో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..


షామీర్‌పేట్ రేషన్ దుకాణంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పరిశీలన..

- షామీర్‌పేట్ మండలంలోని రేషన్ దుకాణాలను సందర్శించిన కలెక్టర్..
- సివిల్ సప్లై అధికారి 'డిఎస్‌ఓ' సుగుణాభాయ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు..
- రేషన్ సరుకుల సరఫరా, లబ్ధిదారుల సంఖ్య, పలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు..
- బియ్యం పంపిణీలో ఫింగర్ ప్రింట్, స్కానర్ రశీదులు, తూకాన్ని కలెక్టర్ పరిశీలించారు..
- ప్రతి లబ్ధిదారునికు సన్న బియ్యం అందించాలని ప్రభుత్వ ధృడసంకల్పం..
- సన్న బియ్యం పంపిణీలో అత్యంత జాగ్రత్త వహించాలని డీలర్‌లకి కలెక్టర్ సూచన..

# సన్నబియ్యం పంపిణీ పథకాన్ని..
# సద్వినియోగం చేసుకోండి..

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 3:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన నిర్ణయంతో అమలు చేసిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని, ప్రతి ఒక్క లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు అన్నారు.. గురువారం షామీర్‌పేట్ మండల పరిధిలోని రేషన్ దుకాణం (షాప్ నెంబర్ 3312025)లో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను ఇంచార్జ్ సివిల్ సప్లయ్ అధికారి (డిఎస్‌ఓ) సుగుణబాయ్‌తో కలిసి కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు.. షామీర్‌పేట్ రేషన్ షాప్ పరిధిలో ఎంత మంది లబ్దిదారులు ఉన్నారు. రేషన్ సరుకుల సరఫరా ఎంత అవుతున్నాయి, క్రమం తప్పకుండా నెలవారిగా ఎంత మంది లబ్దిదారులు రేషన్ సరుకులు తీసుకుంటున్నారు.. అన్న సరుకుల వివరాలను సంబంధిత రిజిష్టర్లలో నమోదు చేస్తున్నారా లేదా అని క్షుణ్ణంగా వివరాలను అడిగి తెలుసుకున్నారు.. అదేవిధంగా బియ్యం పంపిణీలో ఫింగర్ ప్రింట్ స్కానర్‌ను, స్కానర్ రశీదులను, తూకాన్ని కలెక్టర్ పరిశీలించారు..





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ మండలంలోని అత్వేలి గ్రామంలోని చౌక ధరల దుకాణంలో గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సన్న బియ్యం పంపిణీని ఆకస్మికంగా తనిఖీ చేశారు.. రేషన్ షాపులోని రిజిస్టర్‌ను పరిశీలించి, ఎప్పటికప్పుడు కార్డదారుల వివరాలు నమోదు చేయాలని అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు.. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా డీలర్ అప్రమత్తంగా వ్యవహరించాలని విజయేందర్ రెడ్డి సూచించారు.. ప్రతిఒక్క రేషన్ కార్డుదారు సన్నబియ్యం పంపిణీ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.. అనంతరం కార్డుదారులతో అడిషనల్ కలెక్టర్ మాట్లాడారు.. ప్రయినెల సరుకులు తీసుకుంటున్నారా.. లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు..


అడిషనల్ కలెక్టర్ (లోకల్‌బాడీ) రాధికా గుప్తా, చీర్యాలలో రేషన్ దుకాణంలో తనిఖీలు..


## సన్న బియ్యం పంపిణీలో జాగ్రత్త, డీలర్‌లకి కలెక్టర్ సూచన..

మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందించాలన్న ప్రభుత్వ సంకల్పం..! చారిత్రక సాహసోపేత నిర్ణయంతో ఈ పథకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కొనియాడారు.. రేషన్ కార్డుదారులు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్దిపొందాలని కలెక్టర్ సూచించారు.. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా, సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, కార్డుదారులు రేషన్ దుకాణాల వద్దకు వచ్చి తీసువెళ్లాలన్నారు.. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సన్నబియ్యం పంపిణీలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని డీలర్‌కు కలెక్టర్ గౌతమ్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూడి తహాశీల్దార్‌లు సంయుక్త, సృతి, సంబంధిత అధికారులు, డీలర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు..! బాంబు బెదిరింపులు..!

## మెయిల్‌లో బెదిరింపు మెస్సేజ్‌పై అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం..






- విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు..
- సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సిబ్బంది భయాందోళన..
- డిసిపి కోటిరెడ్డి ఆదేశాలు.. డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు..
- మొదట కరీంనగర్ ఏరియాకు చెందిన మావోయిస్టు పేరిట మెస్సేజ్‌గా గుర్తింపు..
- బెదిరింపుల మెయిల్ మెస్సేజ్ తప్పుడు సమాచారంగా పోలీసులు నిర్ధారణ..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 3:**బాంబు బెదిరింపుల మెయిల్ మెస్సేజ్‌తో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో కలకలం రేపింది.. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు భయాందోళనతో ఒక్కసారిగా, వివిధ కార్యాలయాల నుండి బయటకు వచ్చారు.. వెంటనే అప్రమత్తమైన అధికారులు, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రుకు తెలియజేశారు.. కలెక్టర్ వెంటనే డిసిపి కోటిరెడ్డికి సమాచారం అందించగా పోలీసులు, బాంబు, "డాగ్ స్క్వాడ్" బృందాలు రంగంలోకి దిగారు.. జిల్లా సమీకృత సముదాయంలో పోలీసులు తనిఖీలు నిర్వహించి, క్షుణ్ణంగా పరిశీలించారు..

బాంబు బెదిరింపులు తప్పుడు సమాచారంగా నిర్ధారించిన పోలీసులు, విషయాన్ని కలెక్టర్ గౌతమ్‌కు వివరించారు.. అయితే కలెక్టర్ గౌతమ్, తప్పుడు సమాచారం అయినప్పటికీ, బాంబు బెదిరింపుపై అశ్రద్ధ వహించకూడదని పోలీసులకు సూచించారు.. తదుపరి విచారణ కొనసాగించాలని డిసిపి కోటిరెడ్డిని కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు..






# 400 ఎకరాల భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వంపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు చర్యలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ ఈరోజు మధ్యాహ్నం మధ్యంతర నివేదికను పంపించారు. హైకోర్టు నివేదికను జస్టిస్ గవాయ్ ధర్మాసనం పరిశీలించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని పేర్కొంది. కంచ గచ్చిబౌలి వ్యవహారానికి సంబంధించి వార్తా కథనాలను అమికస్ క్యూరీ జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు ప్రస్తావించారు. ఈ కేసులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఆ భూమిలో అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏమి వచ్చిందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఒకవేళ అది అటవీ ప్రాంతం కాకపోయినప్పటికీ, చెట్లు కొట్టే ముందు అనుమతులు తీసుకున్నారా అని అడిగింది. ఒక్కరోజులో వందల ఎకరాల్లో చెట్లు కొట్టేయడం సాధారణ అంశం కాదని వ్యాఖ్యానించింది. తమ ప్రశ్నలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమాధానం చెప్పాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది.





# హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం... నగర జీవికి ఉపశమనం

ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న నగరాన్ని పలకరించిన వరుణుడు

హిమాయత్ నగర్, కోఠి, అమీర్‌పేట తదితర ప్రాంతాల్లో వర్షం

నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ జామ్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. గత కొద్ది రోజులుగా ఉక్కపోతతో సతమతమవుతున్న ప్రజలకు వర్షం కాస్త ఉపశమనం కలిగించింది. హిమాయత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జుబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్ నగర్, మేడ్చల్, విద్యానగర్, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదైంది.

వర్షం కారణంగా నగరంలో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యూరీ హోటల్ వద్ద ఒక కారుపై చెట్టు కూలింది. ఈ సంఘటనలో కారు స్వల్పంగా దెబ్బతింది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. ఇదిలా ఉండగా, తెలంగాణలోని పలు జిల్లాల్లో వడగండ్ల వాన పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

# చైనాకు అమెరికా సుంకాల దెబ్బ... భారత్ కు ఫేవర్ అంటున్న నిపుణులు

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో, అమెరికా సుంకాల భారం చైనాపై ఎక్కువగా పడుతోంది. దీనివల్ల భారతీయ ఎగుమతులకు కొత్త అవకాశాలు తెరుచుకోనున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. చైనాపై అమెరికా సుంకాలు 65% లేదా అంతకంటే ఎక్కువ ఉండగా, భారత్‌పై సుంకాలు 27% మాత్రమే ఉన్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తులకు మరింత గిరాకీ లభిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



మార్కెట్ వర్గాల ప్రకారం... ముఖ్యంగా సాంకేతిక ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, రత్నాలు, ఆభరణాలు, వస్త్రాలు వంటి రంగాల్లో భారత్ దూసుకుపోయే అవకాశం ఉంది. ఈ విషయంపై ఈవై ఇండియా ట్రేడ్ పాలసీ లీడర్ అగ్నేశ్వర్ సేన్ మాట్లాడుతూ, ఇతర ప్రాంతీయ ఎగుమతిదారులపై తీవ్ర ప్రభావం చూపే రంగాలలో భారతదేశానికి పోటీతత్వం పెరిగే అవకాశం ఉంది అన్నారు. అంతేకాకుండా, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి సప్లై చెయిన్ వ్యవస్థలను పునర్నిర్మించాలని, ఆసియాలోని ఎఫ్ టీఏ భాగస్వాములతో సహకరించాలని సూచించారు.

గత ఆర్థిక సంవత్సరంలో భారత్ 10 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేసింది. రాబోయే సంవత్సరాల్లో పాలసీ మద్దతు, అనుకూల పన్ను విధానం ఉంటే ఈ సంఖ్య 100 బిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని ఐసీఈఏ అంచనా వేసింది.

భారత్, అమెరికా మధ్య సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదిరితే, భారత ఎలక్ట్రానిక్స్ వాణిజ్యం మరింత వృద్ధి చెందుతుందని ఐసీఈఏ ఛైర్మన్ పంకజ్ మొహింద్రూ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తక్కువ ధర కలిగిన కార్ల విభాగంలో భారతదేశ ఎలక్ట్రిక్ వాహన రంగం అమెరికా మార్కెట్‌లో ఎక్కువ వాటాను పొందే అవకాశం ఉందని ఈవై ఇండియా పార్టనర్ సౌరభ్ అగర్వాల్ అన్నారు.

2023లో చైనా ఆటో మొబైల్, విడిభాగాల ఎగుమతులు 17.99 బిలియన్ డాలర్లుగా ఉండగా, భారత్ ఎగుమతులు 2.1 బిలియన్ డాలర్లు మాత్రమే. ఈ వ్యత్యాసాన్ని అధిగమించడానికి ప్రభుత్వం పీఎల్ఐ పథకాన్ని మరింత మెరుగుపరచాలని నిపుణులు సూచిస్తున్నారు.

అమెరికా సుంకాల నేపథ్యంలో చైనాకు ఎదురుదెబ్బ తగలడం, భారత్‌కు కలిసిరావడం అనేది ఆర్థికంగా ఒక ముఖ్య పరిణామం అని... దీనిని సద్వినియోగం చేసుకుంటే, భారతీయ ఎగుమతులు కొత్త శిఖరాలను అధిరోహించగలవని నిపుణులు పేర్కొన్నారు.

## మూసీలో చిక్కుకున్న వారిని కాపాడిన రెస్క్యూటీం..

- మొదటి పేజి తరువాయి

దీంతో చైతన్య పురి శివాలయం దగ్గర కూలి పనులు చేస్తున్న ఇద్దరు కూలీలు వరద ప్రవాహంలో చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న రెస్క్యూ టీం వరదలో చిక్కుకున్న వారిని రోప్? సహాయంతో కాపాడారు. వరదలో చిక్కుకున్న వీరయ్య.. నరేంద్రలను కాపాడినందుకు స్థానికులు.. రెస్క్యూ అధికారులకు కృత్జ్ఞతలు తెలిపారు.

మూసీలో చిక్కుకున్న వీరయ్య ... నరేంద్ర లు నిర్మాణ పనులకు పురమాయించిన ఆలయ కమిటీకి తాము వరద ఉధృతి లో చిక్కుకున్నామని తెలియజేయడంతో ఆలయ కమిటీ వారు . ఎల్బీనగర్ జీహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుజాత, చైతన్య పురి కార్పొరేటర్ రంగ నర్సింహ గుప్తకు సమాచారం అందించారు. తరువాత వారు రెస్క్యూ బృందాలు కోసం హైడ్రా కు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన రెస్క్యూ టీం రోప్? సాయంతో మూసీ నదిలోకి వెళ్లి చిక్కుకున్న వారిని కాపాడారు. రోడ్లపై కూలిన చెట్లను తొలగించడంతోపాటు రోడ్లు కొట్టుకపోయిన చోట్ల ప్రత్యామ్నాయ మార్గాలకు వాహనాలను మళ్లించడం ద్వారా ఎప్పటికప్పుడు ట్రాఫిక్?ను క్లియర్?చేస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై రాష్ట్రవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## చార్మినార్ పెచ్చులు ఊడి పడ్డాయి : భయంతో జనం పరుగులు

- మొదటి పేజి తరువాయి

గతంలో రిపేర్? చేసిన మినార్ నుంచి పెచ్చులూడిపడినట్లు నిర్ధారణ అయింది. సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఊడిపోయిన పెచ్చులను తీసి వేసి అక్కడ క్లీన్ చేశారు. పెచ్చులూడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు. మినార్‌కు మరోమారు మరమ్మతులు చేస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్ లో అకాల వర్షం బీభత్సం సృష్టించింది. గురువారం ( ఏప్రిల్? 3) మధ్యాహ్నం నుంచి ఉరుములతో, మెరుపులతో భారీగా వర్షం కురిసింది. దీంతో రోడ్లపై నీరు ఏరులై పారుతోంది. హైదరాబాద్లో భారీ వర్షం కారణంగా రోడ్లు నీట మునిగాయి. పంజాగుట్ట–ఖైరతాబాద్ ప్రధాన రహదారిపై మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలిపోయింది. అయితే ఈ ప్రమాదం నుంచి ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు.

## హైదరాబాద్ లో భారీ వర్షం.. అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా విభాగాలు సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశించారు. తెలంగాణలో గురువారం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అర గంటసేపు వర్షంతో హైదరాబాద్ రోడ్లనీ చెరువులను తలపిస్తున్నాయి. పలు చోట్ల ఈదురుగాలులతో చెట్లు విరిగిపడ్డాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి మరో నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# హైడ్రా కంప్లయింట్స్ పై కమిషనర్ రంగనాథ్ ఫోకస్...



**హైదరాబాద్ పెన్ పవర్:** హైడ్రాకు వచ్చిన ఫిర్యాదులపై కమిషనర్? దృష్టి పెట్టారు. గాజులరామారం క్వారీపై కొంతమంది హైడ్రాకు ఫిర్యాదు చేశారు. క్వారీ లీజు ముగిసినా.. స్థలాన్ని ఖాళీ చేయకుండా కొంతమంది కబ్జాకు ప్రయత్నిస్తున్నారని వచ్చిన ఫిర్యాదును హైడ్రా కమిషనర్? రంగనాథ్? క్షేత్ర స్థాయిలో విచారించారు. దీని పక్కనే కబ్జాలో ఉన్న స్టేట్? ఫైనాన్స్? కార్పొరేషన్? స్థలాలను కూడా పరిశీలించారు. 400 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని హైడ్రా కమిషనర్? రంగనాథ్? అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి మండలం నల్లగండల చెరువునాలాలో పోసిన మట్టిని తొలగించాలని వెర్టెక్స్? నిర్మాణ సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. ఇంకా గోపన్నపల్లిలో మేల్లకుంట, పుప్పాల గూడలోని మామసాని కుంటలు కబ్జాకు గురయ్యాయని కంప్లెయింట్ రావడంతో వాటిని కూడా పరిశీలించారు..

## కుటుంబంపై యువకుల దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:** కుటుంబంపై యువకులు దాడి చేసిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది .స్థానికుల వివరాల ప్రకారం గత ఆదివారం మేడ్చల్ మండలం సోమారం గ్రామంలో ఓ డాబా కు బండ మైలారం చెందిన యువకులు ఆహారం ఇవ్వలేదని మొత్తం కుటుంబం పై దాదాపు 30 మంది యువకులు దాడి చేశారు. అంతేకాకుండా ఆ కుటుంబంలో ఉన్న యువతి అని చూడకుండా బండరాయితో తలపై తీవ్రంగా దాడి చేశారు. దీంతో యువతి కుటుంబ సభ్యులు మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు సిఐ సత్యనారాయణ తెలిపారు.

## మొదట బ్రెస్ట్ క్యాన్సర్ ను గుర్తించడం ముఖ్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచంలో మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ అనే సమస్య ఆందోళనకరంగా ఉంది. మొదట బ్రెస్ట్ క్యాన్సర్ ను గుర్తించడం ముఖ్యమని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. ఏఐజీ ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో అయన మాట్లాడారు. క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే 100 శాతం క్యాన్సర్ నుండి జయించవచ్చు. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ఏడాదికి ఒకసారి ప్రతి ఒక్క మహిళ స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలి. హైదరాబాద్ నగరంలో ప్రపంచస్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. పోలీస్ శాఖలో పని చేస్తున్న మహిళల కోసం ఈ క్యాంప్ ను ఏఐజి హాస్పిటల్ ఏర్పాటు చేయడం పట్ల ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

# ప్రపంచ దేశాలకు అమెరికా వార్నింగ్.. తిరిగి టారిఫ్ వద్దు: నోరు మూసుకుని కూర్చోండి..!




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ట్రంప్ ప్రకటించిన టారిఫ్స్ వల్ల దాదాపు 180 దేశాలు ప్రభావితం అయ్యాయి. ఈ క్రమంలో వారం చివరి నాటికి చాలా దేశాలపై యూఎస్ కొత్త సుంకాలు అమలులోకి వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలు, వ్యాపారాలపై టారిఫ్స్ ప్రభావం ఎంత మేరకు ఉంటుందో భేరీజు వేసుకునే పనిలో ఉన్నాయి.

ఈ క్రమంలో యూఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బిసెంట్ వాణిజ్య భాగస్వాములకు తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. అమెరికా విధించిన కొత్త సుంకాలపై ప్రతీకారం తీర్చుకునేందుకు ప్రయత్నించొద్దని, అలా చేయటంతో రేట్లు మరింతగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో వెనక్కి తగ్గి మనసు మార్చుకోవాలని, ప్రతీకార ధోరణిని ప్రదర్శించొద్దని ప్రపంచ దేశాలకు సలహా ఇచ్చారు. ప్రతీకారంగా అమెరికాపై సుంకాలకు దిగితే ఉద్రిక్తతలు మరింగా పెరుగుతాయని సూచించారు.

ట్రంప్ లిబరేషన్ డే సందర్భంగా ప్రకటించిన టారిఫ్స్ లో ప్రజలు నివసించని దీవులను సైతం వదిలిపెట్టకపోవటం గమనార్హం. మిత్రదేశమైనా లేక శత్రుదేశమైనా ఒకటే నీతిని ప్రదర్శించారు. చైనా, ఈయూ వంటి ప్రధాన వ్యాపార భాగస్వాములపై కూడా కఠినంగానే ట్రంప్ వ్యవహరించారు. విదేశాల్లో తయారైన కార్లు, తేలికపాటి ట్రక్కులపై 25 శాతం ప్రత్యేక సుంకాలు కూడా అమల్లోకి తీసుకురాగా.. మే 3 నాటికి ఆటో విడిభాగాలపై కూడా పన్నులను విధించనున్నారు. ఈ సుంకాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తాయని చైనా హెచ్చరించినప్పటికీ ట్రంప్ వెనక్కి తగ్గలేదు.

### ఇండియా ఏం చేస్తోంది..?

ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాల వల్ల ఏర్పడే వాణిజ్య చిక్కులను కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ నిశితంగా పరిశీలిస్తోంది. ఈ విషయంలో దేశీయ కంపెనీలు, ఎగుమతిదారుల నుంచి అభిప్రాయాలను సేకరించే పనిలో ఉంది. ఇదే క్రమంలో ప్రపంచ దేశాలతో పోల్చినప్పుడు తక్కువ పన్నుల వల్ల ఎలాంటి కొత్త వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవచ్చనే అంశాలను అధ్యయనం చేస్తోంది.

ట్రంప్ చూపిన మీడియా ఛార్టులో 26 శాతం సుంకాలను ఇండియాపై చూపగా.. భారతీయ వస్తువులపై 27 శాతం సుంకాన్ని చూపించే అనుబంధ పత్రాన్ని మంత్రిత్వ శాఖ గమనిస్తోంది. ఏప్రిల్ 5 నుంచి భారతదేశం 10 శాతం బేస్‌లైన్ సుంకాన్ని ఎదుర్కోవాల్సి ఉండగా.. మిగిలిన దేశ-నిర్దిష్ట అదనపు లెవీ 27 శాతం ఏప్రిల్ 9 నుంచి అమలులోకి రానున్నట్లు ట్రంప్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొనబడింది. ప్రస్తుతం భారత టాప్ ఎగుమతిదారులు 30 శాతం అమెరికా మార్కెట్లపై ఆధారపడి ఉన్నారు. ఈ క్రమంలో ఇండియా పరిస్థితులను వ్యూహాత్మకంగా ముందుకు నడవాల్సి ఉంటుంది.

### చైనా సీరియస్..

మరోపక్క డ్రాగన్ దేశం చైనా మాత్రం అమెరికా తమపై ప్రకటించిన సుంకాలను వెంటనే ఎత్తివేయాలని కోరుతోంది. వీటిపై తాము ప్రతీకారం తీర్చుకుంటామని అమెరికాను హెచ్చరించింది. చైనా మ్నొదటి నుంచి అమెరికా వాణిజ్య యుద్ధ వైఖరిని తప్పుపడుతోంది. ఈ క్రమంలో ప్రపంచ వాణిజ్య సంస్థ తలుపుకూడా తట్టింది. నేడు ట్రంప్ చైనాపై 34 శాతం సుంకాలను ప్రకటించటం డ్రాగన్ దేశం జీర్ణించుకోలేకపోతోంది.

# ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై విచారణ.. తుది తీర్పును రిజర్వ్ చేసిన 'సుప్రీం కోర్టు'



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై సుప్రీంకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ బెంచ్ ఎదుట స్పీకర్ కార్యదర్శి తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధింపుపై ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవన్నారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైందని.. ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని తెలిపారు. రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైందని.. ప్రస్తుత అంశానికి సరిపోదని సింఘ్వి పేర్కొన్నారు. అయితే, జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ రాణా కేసులో జోక్యం చేసుకొని అనర్హత విధించిందని ప్రస్తావించారు.మీ దృష్టిలో 'రీజనబుల్ టైమ్' అంటే ఏంటని సింఘ్విని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతుందని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన వ్యాఖ్యలను మరోసారి ధర్మాసనం ఎదుట పాడి కౌశిక్‌రెడ్డి తరపు న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచైనా రక్షణ ఉంటుందని భావించారని న్యాయవాది సుందరం పేర్కొన్నారు. కనీసం సీఎం స్వీయ నియంత్రణ పాటించలేరా?.. గతంలో ఎలాంటి ఘనే జరిగిన తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా? అని అంటూ సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయని సింఘ్వి తెలుపగా.. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతమని పక్కన ధర్మాసనం పక్కనపెట్టింది.సీఎం మాటలు కోర్టు ధిక్కారం కిందకు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తాము సంయమనం పాటిస్తున్నామని.. మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తే కోర్టు కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూశారని స్పీకర్ కార్యదర్శి తరపు న్యాయవాది పేర్కొనగా.. సింగిల్ జడ్జి సూచనలు పాటిస్తే కేసు ఇక్కడి వరకు వచ్చేది కాదని.. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన తర్వాతే నోటీసులు ఇచ్చారని జస్టిస్ గవాయ్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలుగా గెలిచి.. కాంగ్రెస్‌లో చేరినవారిపై అనర్హతపై సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై బుధ, గురువారాల్లో విచారణ జరిపిన ద్విసభ్య ధర్మాసనం.. తుది తీర్పును రిజర్వ్ చేసింది.

## సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ మెటీరియల్ షిఫ్టింగ్ లో

# తలెత్తిన అనుమానాలు నివృత్తి చేయాలి




**హైదరాబాద్ పెన్ పవర్:** సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ మెటీరియల్ షిఫ్టింగ్ లో సింగరేణి సంస్థకు కాంట్రాక్టర్ నష్టం చేస్తున్నారన్న విషయంపై తలెత్తిన అనుమానాలు నివృత్తి చేయాలనీ కోరుతూ గురువారం నాడు ఏరియా ఎస్ ఓ టు జిఎం డి. శ్యాంసుందర్ కి వినతి పత్రం అందజేసినట్లు మణుగూరు సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్ లో నిర్దేశించిన గనులకు రోజుకో పది ట్రక్కుల మిక్సింగ్ బ్లాస్టింగ్ మెటీరియల్ మందును సైట్ మిక్సింగ్ స్లాట్ (ఎస్ఎంఎస్) ప్లాంట్ నుండి ఎక్స్ ప్లోజివ్ క్యారియర్ల ద్వారా పంపిస్తున్నారు. దానితోపాటు ప్లాంట్లోనేఆరు వందల లీటర్ల వాటర్ ను కూడా దొంగ చాటుగా నింపుకొని మొత్తం నీళ్లతో కలుపుకుని మెటీరియల్ గానే లెక్కలోకి చూపిస్తున్నారన్నది బాబురావు అనుమానాన్ని వెలిబుచ్చారు. నిబంధనల ప్రకారం వే బ్రిడ్జి లో కాటా వేయకుండా వాటర్ పట్టొద్దని గతంలో ఉన్న డైరెక్టర్లు అన్ని ఏరియాల జిఎం లకు ఆదేశాలు ఇచ్చి ఉన్నారు కానీ అందుకు విరుద్ధంగా మణుగూరు ఎస్ఎంఎస్ ప్లాంట్ కాంట్రాక్టర్ అధికారుల కళ్ళుగప్పి లేదా వారితో అవగాహన కలిగి ఉన్నారో తెలియదు సింగరేణి సంస్థకు నష్టం చేస్తున్నారన్నారు. ఒక ట్రక్కు కొచ్చి ఆరు వందల లీటర్లు అంటే సుమారుగా ఆరు టన్నులు ఆ విధంగా పది ట్రక్కులకు నెలకు రెండు లక్షల రూపాయల పైచిలుకు కాంట్రాక్టర్ కి లబ్ధి చేకూరూతున్నదన్నారు. అంటే ఆమెరకు కంపెనీకి కూడా నష్టం జరుగుతున్నదని అర్థం చేసుకోవాలన్నారు. ఇదంతా ఎస్ఎంఎస్ ప్లాంట్ మేనేజ్మెంట్ మరియు సింగరేణి సెక్యూరిటీ విభాగం నిఘా లోపమా ఇలాంటి విషయాలు మాలాంటి వారికి యోగుల ద్వారా తెలిసి సంస్థ శ్రేయోభిలాషులుగా ప్లాంట్ అధికారుల దృష్టికి తీసుకుని వెళదామా అంటే అక్కడ ఒక అతి అధికారి అతి చేష్టలు మాలాంటి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ఎండి బలరాం పిలుపుకు స్పందించి జనరల్ మేనేజర్ల నుండి జనరల్ మజ్దూర్ల వరకు ఇతర ఉన్నతాధికారులు కార్మికులు అధికారులు సూపర్వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు తారతమ్యం లేకుండా పగలనకా రాత్రనక ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కష్టపడి పనిచేస్తుంటే ఇలాంటి కాంట్రాక్టర్ల స్వార్థానికి కంపెనీ నష్టానికి గురవుతోందనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తను సేకరించిన సమాచారాన్ని ఏరియా యాజమాన్యానికి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ అంశంపై వెంటనే సింగరేణి విజిలెన్స్ అధికారులతో సమగ్ర దర్యాప్తు జరిపించి వాస్తవం అయితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేవిధంగా బాధ్యులపై కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఎస్ఎంఎస్ ప్లాంట్ లో అతిచేష్టల అధికారిపై కూడా యాజమాన్యం దృష్టిపెట్టాలని ఆయన ఆ వినతిపత్రం లో యాజమాన్యాన్ని కోరినట్లు తెలిపారు

# బీసీ బిల్లు పేరుతో వెనుకబడిన తరగతి ప్రజలను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ పెంచుతున్నామంటూ ప్రగల్భాలు పలికి చట్టసభలో 42 శాతం బీసీలకు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్లు కల్పిస్తామని బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందని అయితే ఈ బిల్లు ప్రవేశపెట్టిన విధానమే ఒక మోసపూరిత చర్య అని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ బీజేపీ నాయకులు పెంట శ్రీనివాస్ తెలిపారు. గురువారం రోజున కరీంనగర్లో వారు మాట్లాడుతూ బీసీలను అనాదికాలం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూనే వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ అని చెప్పి ఇప్పటివరకు ఉన్న కులాలతో పాటు అదనంగా కొత్త కులాలను చేర్చి జనాభా దామాషా పద్ధతిలో కాకుండా అశాస్త్రీయంగా బీసీలలోని వివిధ గ్రూపులను విభజించి అందులో వివిధ కులాలను చేర్చడమే కాకుండా బీసీలను మోసం చేసే చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. బీసీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త వివాదానికి తెర లేపడం చూస్తుంటే బీసీల మధ్య చిచ్చు పెట్టి ఓట్ల పబ్బం గడుపుకోవాలనే కుట్రపూరిత చర్య కనబడుతుందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఈ దేశంలో వెనుకబడిన తరగతులు అంటే ఈ దేశంలో ఉన్న వెనుకబడిన కులాలు మాత్రమేనని అయితే ఎక్కడ

కూడా మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని భారత రాజ్యాంగం ద్వారా వివిధ న్యాయస్థానాలలో తీర్పులు ఇచ్చిన కూడా, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచుతున్నామని చెప్తూనే బీసీ కులాలలో బీసీ (ఇ )పేరుతో ఒక కొత్త గ్రూపును చేర్చి దాన్లో మత ప్రాతిపదికన ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం చూస్తుంటే గతంలో ఉన్న బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన శాతాన్ని తగ్గించడమేనన్నారు. ప్రధానంగా ఇందులో ముస్లిం మతానికి రిజర్వేషన్ అందించి బీసీలను మోసం చేస్తూ బీసీల జాబితాలో బిసి ఈ అనే పేరుతో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ పెంచడం మోసపూరిత చర్యగా వారు అభివర్ణించారు. ముస్లింలకు కేటాయించిన 10 శాతం బీసీ రిజర్వేషన్ తీసేస్తే బీసీలకు మిగిలేది కేవలం 32 శాతం మాత్రమేనని , గతంలో 29% లో నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్ పేరుతో బీసీ రిజర్వేషన్ మింగి వేయడం చూసామని , అది సరిపోదన్నట్టుగా మళ్లీ ఇంకొక ఆరు శాతం కలిపి మొత్తం 10% బీసీఈ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వడం ఇది పూర్తిగా వెనుకబడిన కులాలను, తరగతులను మోసం చేస్తూ , వారికి తీవ్ర అన్యాయం చేయడమేనన్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు పక్కకు పెట్టి జనాభా దామాషా ప్రకారం బీసీలకు దక్కాల్సిన బీసీ రిజర్వేషన్లను పెంచాలని, వెంటనే రాష్ట్ర చట్టసభల్లోనే నిర్ణయం తీసుకోవాలని, బీసీ రిజర్వేషన్ల పెంపుతో కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదని , అది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాల్సిన చర్య అని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ముస్లిం మత ప్రాతిపదికన కేటాయించిన బీసీఈ 10 శాతం రిజర్వేషన్ తొలగించి, కేవలం బీసీలకు మాత్రమే రిజర్వేషన్లు జనాభా దామాషా పద్ధతిలో పెంచాలని ఎన్నం ప్రకాష్, పెంట శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు.

## కేంద్ర మంత్రివర్గం నుండి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

**ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**హైదరాబాద్ పెన్ పవర్:**రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ పై ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై ప్రధాని స్పందించి కేంద్ర హోంశాఖ మంత్రి పదవి నుండి అమిత్ షా తొలగించాలని ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు.

జై బాపు- జై భీమ్ -జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా గురువారం రోజున పెగడపెల్లి మండలం నంచర్ల నుండి దేవికొండ మీదుగా ల్యాగలమర్రి వరకు నిర్వహించిన పాదయాత్రలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ

గత కొన్ని రోజుల క్రితం పార్లమెంట్లో కేంద్ర మంత్రి గా వ్యవహరిస్తున్న అమిషా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని,వారిని వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని,ఒక బాధ్యత గల మంత్రి పదవిలో ఉంటూ ఈ విధంగా అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలను చేయడాన్ని ప్రతి గ్రామ గ్రామాన తెలిపే విధంగా జై బాపు,జై భీం,జై సంవిధాన్ అనే నినాదంతో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందనీ,దీన్నీ బట్టి బీజేపీ పార్టీ అణచివేత ధోరణి,కుటిల బుద్ధి బయటపడిందని,అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లనే ఈ రోజు మోడీ ,ప్రధానమంత్రి కుర్చీలో అమిత్ షా హోం శాఖ కుర్చీలో కూర్చున్నారన్న విషయం మర్చిపోవద్దని,నేను ఒక ఎమ్మెల్యేగా,విప్ గా హోదాలో కొనసాగుతున్న అంటే దానికి అంబేద్కర్ పెట్టిన బిక్ష అని,అమిత్ షా పైన చర్యలు తీసుకొని వారిని మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసేంత వరకు పాదయాత్ర మా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డు ఆదేశాలను పాటించని ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో ఇంటర్ బోర్డు ఆదేశాల ప్రకారం ఏప్రిల్ ఒకటో తేదీ నుండి 24వ తేదీ వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు క్లాసులు నిర్వహించాలి. కానీ కడప జిల్లాలో ఉన్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలో క్లాసులు నిర్వహించకుండా బోర్డు ఆదేశాలను లెక్కచేయకుండా ఉండడం దారుణమని ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంటా వెంకటయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాసులు నిర్వహిస్తే ప్రైవేట్ లెక్చరర్లకు జీతాలు ఇవ్వాల్సి వస్తుందని క్లాస్ నిర్వహించకుండా ఉండడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి క్లాసులు నిర్వహించి ప్రైవేట్ లెక్చరర్ ల కు జీతాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు టీచర్లు లెక్చరర్లు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ సక్రమంగా జరపాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**గురువారం కొండపాక మండలంలోని బందారం గ్రామంలో గల చౌక ధరల దుకాణం నంబర్-3815010 నందు సన్నబియం పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.చౌక ధరల దుకాణం లొ 621 రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని ప్రతి నెల 580 మంది రేషన్ కార్డు దారులు తప్పకుండా సరుకులు తీసుకుంటారని, ఈ నెల సన్న బియ్యం 125 క్వింటాల్ వచ్చాయని రేషన్ డీలర్ బైతి స్వామి కలెక్టర్ కి తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జిల్లాలో అన్ని రేషన్ షాపు లో రేషన్ కార్డుదారులకు అందజేస్తున్నాము. పంపిణీ వ్యవస్థలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు చూసుకోవాలని తప్పనిసరిగా ఈ-పాస్ మెషిన్ లలో అప్లోడ్ చేశాకే బియ్యం పంపిణీ చేయాలని తెలిపారు. రేషన్ కార్డు దారులు ప్రతి ఒక్కరు సరుకులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్ కు తెలిపారు అలాగే రిజిస్టర్లు తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు సైతం రేషన్ కార్డు దారులు కలిగిన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందజేస్తున్న 6 కిలోల సన్న బియ్యం తీసుకోవాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.
అనంతరం సన్న బియ్యం పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజ, మండల తాసిల్దార్ దిలీప్ కుమార్, గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజులు బీఆర్ఎస్ వే

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజలకు కాంగ్రెస్ మోసం అర్థమైంది రజతోత్సవ సభను జయప్రదం చేయాలి
రాబోయే రోజులు బిఆర్ఎస్ వేనని ఆ పార్టీ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు.రానున్న రోజుల్లో బిఆర్ఎస్ కు తిరుగుండదని, ప్రజలు కాంగ్రెస్ మోసాన్ని అర్థం చేసుకున్నారని చెప్పారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని ఫామ్‌హౌ?సలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్తగా హరీశ్‌రావు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమన్వయకర్తగా వేముల ప్రశాంత్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ప్రత్యేక చొరవ తీసుకొని సభకు పెద్ద ఎత్తున ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు.పది లక్షల మంది తరలివచ్చే సభకు సరైన వాహనాలను ఏర్పాటు చేయాలని,ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం మేరకు యువ వికాస రుణాలను సకాలంలో పంపిణీ చేయాలి



**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:** రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్లతో సన్నాహక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్
యువ వికాసం అమలుకు ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలను సకాలంలో పంపిణీ చేయాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్ల తో సన్నాహక సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ. రాజీవ్ యువ వికాసం క్రింద మంజూరు చేసే యూనిట్ లకు మున్సిపాలిటీ, మండలాల పరిధిలో ఉన్న బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందని, సబ్సిడీ మంజూరైన యూనిట్ లకు తప్పనిసరిగా బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేసి యూనిట్ గ్రౌండింగ్ లో బ్యాంకులు తమ సహాకారం అందించాలని అన్నారు.
రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన,తుది ఆమోదం సమయంలో బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సైతం హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. స్క్రినింగ్ కమిటీ సమావేశాల్లో హాజరు కావాలని, మండల స్థాయి అధికారులతో సమన్వయంలో ఉంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం విజయవంతం చేయాలని అన్నారు.
వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఈ పథకం క్రింద ఓబిఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.
గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ ల పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు, మొదలైనవి అవసరమని,నిర్దేశించుకున్న లక్ష్యాలను సరి చూసుకుని దరఖాస్తుల స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్, యు.బి.ఐ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఎస్.బి.ఐ. రీజినల్ మేనేజర్ వెంకటేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్,వివిధ బ్యాంక్ కంట్రోలర్స్ , బ్యాంక్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ భూములు అమ్మొద్దు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మే ఆలోచనన ప్రభుత్వం విరమించుకోని, సిపిఎం విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని అపాలని,సీపీఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమం చేశారు.
ఈ సందర్బంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ,
హెచ్.సీ.యు భూముల రక్షణ కోసం పోరాటం చేస్తున్న విద్యార్థుల పై లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిచారు.అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి నాయకులను,సీపీఎం నాయకులను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు.తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడం ఎంతవరకు సమాంజసమని ప్రశ్నించారు.400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని అన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు.ఐదు రోజుల నుండి పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని కొంతమంది విద్యార్థులను రిమాండ్ చేసారని అన్నారు. పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం అనేది సిగ్గుమాలిన చర్యగా బావించారు.ఈ రకమైన పద్ధతులలో ఇబ్బందులకు గురిచేయడం అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్ బుర్రి ఆంజనేయులు,హన్మకొండ సంజీవ కలకోట అనిల్ వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, గణిపాక ఇంద్ర యాక లక్ష్మి, లక్క రాజు, ఐటిపాముల వెంకన్న పైస గణేష్, నాగరాజు నర్సింహా రాములు,ఎల్లయ్య, వీరన్న, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.